# 7

# జిమ్రీ

# పంట కోత పద్ధతి

*మూల వాక్యము: 1 రాజులు 16:8-20*

జిమ్రీ: నీవు అతనిని గూర్చి విన్నావా? పవిత్రతను బట్టి యోసేపును, విశ్వాసమును బట్టి అబ్రాహామును, సౌందర్యమును బట్టి సౌలును, హృదయాన్ని బట్టి దావీదును మనము జ్ఞాపకము చేసికొంటాం - కాని జిమ్రీని గూర్చి ఆలోచన చేసినప్పుడు నీ మనస్సుకు ఏమి తట్టుతుంది? దాదాపు ఏమి తట్టకపోవచ్చు. ఈలాగు జిమ్రీ పేరు వచ్చినప్పుడు మన మనస్సులో ఏమియు లేకుండపోవడానికి హేతువు అతడు లేఖనాలలో ఎక్కువసేపు నిలువలేదు. అతని ఏలుబడి క్రీ.పూ. 885లో కనురెప్పపాటు, ఒక వారమే కొనసాగింది. ఉత్తర దేశపు ఏ రాజు కంటెను అతని ఏలుబడి బహు స్వల్పమైయింది. అతడు నిజంగా రాజు కాదనే చెప్పాలి; అతడు "కాబోయే" రాజు, తాత్కాలికపు అధికారాన్ని చేపట్టినవాడు. వాస్తవానికి ఉత్తర రాజుల జాబితాలో అతనిని చేర్చి మనము అతనిని ఘనపర్చకూడదు.

దైవికమైన అతని జీవిత చరిత్ర కేవలము ఆరు వచనాలలో యిమడ్చబడింది, అది బహు చిన్నది, బహు దైన్యమైన కథయై ఉన్నది:

> యూదారాజైన ఆసా యేలుబడిలో ఇరువదియేడవ సంవత్సరమున జిమ్రీ తిర్సాలో ఏడు దినములు ఏలెను. జనులు ఫిలిష్తీయుల సంబంధమైన గిబ్బెతోను మీదికి వచ్చి అక్కడ దిగియుండగా "జిమ్రీ కుట్రచేసి రాజును చంపించెనను వార్త అక్కడ దిగియున్న జనులకు వినబడెను" గనుక ఇశ్రాయేలువారందరును ఆ దినమున సైన్యాధిపతియైన ఒమ్రీని దండుపేటలో ఇశ్రాయేలు వారిమీద రాజుగా పట్టాభిషేకము చేసిరి. వెంటనే ఒమ్రీ గిబ్బెతోనును విడిచి అతడును ఇశ్రాయేలువారందరును తిర్సాకు వచ్చి దాని ముట్టడి వేసిరి. పట్టణము పట్టబడెనని జిమ్రీ తెలిసికొని, తాను రాజ నగరునందు జొచ్చి తనతో కూడ రాజనగరును తగులబెట్టుకొని చనిపోయెను. యరొబాము చేసినట్లు ఇతడును యెహోవా దృష్టికి చెడుతనము చేయువాడైయుండి తానే పాపము చేయుచు, ఇశ్రాయేలువారు పాపము చేయుటకు కారకుడైనందున ఈలాగున జరిగెను (16:15-19).

జిమ్రీ యరొబాము మార్గముననుసరించి నడిచాడు. అతడు సింహాసనాన్ని బలత్కారంగా పట్టుకొని, ఇశ్రాయేలును ఏల ప్రయత్నించాడు. అయితే అతని ప్రయత్నం సంపూర్ణంగా విఫలమైయింది. అది కేవలము ఏడు దినాలు మాత్రమే కొనసాగింది. అతడు అధికారాన్ని చేపట్ట జూచిన సమయంలో ఇశ్రాయేలు యొక్క సైన్య బలం

గిబ్బెతోనును పట్టుకొనే ప్రయత్నంలో ఉంది. ఫిలిష్తీయులనుండి "ప్రక్కలో ముల్లుగానున్న" ఆ పట్టణాన్ని తిరిగి వశపరచుకొనే ప్రయాసలో సైన్యముంది. ఇశ్రాయేలు సైన్యము ఒమ్రీచే నడిపింపబడుతుంది. అతడు ప్రజల అభిమానాన్ని ప్రత్యేకంగా చూరగొనియున్నాడు. జిమ్రీ ఏలాను చంపెనను సందేశం ప్రజలు వినినప్పుడు, "ఇశ్రాయేలీయులందరు" ఒమ్రీని రాజుగా చేసారు. జిమ్రీని రాజుగా అభిషేకించి వెంబడించడానికి పెక్కుమంది జనులు లేనట్టున్నారు. గనుక ఒమ్రీ చేయవలసిన తొలి కార్యం జిమ్రీని తొలిగించడమే ఔతుంది. గనుక అతడు వెంటనే తిర్సావైపు తన బలగాలను తరలింపజేసి పట్టణాన్ని ముట్టడివేసారు. జిమ్రీ తానున్న క్లిష్ట పరిస్థితిని చూచి లయమైయున్న స్థితిని గ్రహించి, ప్రతిఘటించడం మానుకున్నాడు. అతడు తన్ను రాజ నగరులో బంధించుకొని, దానికి నిప్పుపెట్టాడు. అది కాలిపోతు అతని ప్రాణాన్ని కూడ తీసేచింది. మహిమ యొక్క ఉజ్వల స్థితిలో వెడలిపోయేదానికి బదులు, అవమానకరములోను, దట్టమైన పొగలోను అతడు వెళ్లిపోయాడు.

ఈ విధంగా జిమ్రీ బలత్కారంగా పట్టుకొనుటచే సింహాసనానికి వచ్చాడు. బలత్కారంగా అతడు ఆ సింహాసనంనుండి తొలిగించబడ్డాడు. అతడు ఏలాకు ఏమి చేసాడో ఒమ్రీ అతనికి అదే చేసాడు. పసిడి సూత్రం వెనుకకు తిరిగి కొట్టిన అనుభవాన్ని అతడు చవి చూసాడు: "నీవు ఇతరులకు చేసినట్టే, అది నీకు చేయబడును." "కాబోయే" ఏక ఛత్రాధిపతి తాను చంపబడబోతున్న సంగతిని చూచినప్పుడు ఆత్మహత్యకు గురి అయ్యాడు. తన మరణ సంఘటనను దేవుని తీర్పు శాసనంగా పరిశుద్ధాత్మ వర్ణించాడు:

> యరోబాము చేసినట్లు ఇతడును యెహోవా దృష్టికి చెడుతనము చేయువాడైయుండి తానే పాపము చేయుచు, ఇశ్రాయేలువారు పాపము చేయుటకు కారకుడైనందున ఈలాగున జరిగెను (16:19).

నేడో రేపో ప్రతి వ్యక్తియు ఎదుర్కొనవలసిన జీవిత చట్టమును గూర్చి ఏలుబడి చేయాలనే జిమ్రీ యొక్క అల్పకాల ప్రయత్నము మనలను ఆలోచనలో దించాలి. అందరు ఎదుర్కోవలసినట్టుగానే, జిమ్రీ చట్టాన్ని ఎదుర్కొన్నాడు, అతడు దానిచే విరువబడ్డాడు. కోత కోసే ఈ చట్టంపట్ల మనము తీసికొనే మార్గం మీద "మేలు కలుగడమో" లేదా "కీడు కలుగడమో" ఆధారపడియుంటుంది. జిమ్రీ యొక్క స్వల్ప ఏలుబడికి వ్యతిరేకంగా ఈ చట్టము యొక్క వివిధ సంగతులు ఆలోచించడం జ్ఞానయుక్తమై ఉంటుంది.

## కోత:

## మనము విత్తిన దానిని కోస్తాం

ఈ చట్టాన్ని గూర్చి జిమ్రీ కనుగొన్న మొదటి సత్యం ఏమంటే మనము విత్తినదాన్ని కోస్తాం. మనం విత్తిన దానినిబట్టి మన పంట తీర్మానించబడుతుంది. బలము సరియైన దానిని చేస్తుంది అనే క్లుప్తమైన దానిచేత జీవించుతు అతడు ఉల్లంఘనను, హత్యను విత్తాడు. త్వరలోనే తాను జీవించిన దాని ఫలితాన్ని కోసాడు. యేసు యిలా అన్నారు,

"… కత్తి పట్టుకొనువారందరు కత్తిచేతనే నశింతురు" (మత్తయి 26:52). ఒకసారి విత్తగా విత్తనము మార్చబడనేరదు, పంటయు మార్చబడనేరదు. పగటిని రాత్రి వెంబడించినట్లుగా విత్తిన దానిలోనుండి పంట ఎదుగుతుంది. పౌలు ఈ వాస్తవాన్ని మనకు రూఢిపరచాడు:

> మోసపోకుడి, దేవుడు వెక్కిరింపబడడు; మనుష్యుడు ఏమి విత్తునో ఆ పంటనే కోయును. ఏలాగనగా తన శరీరేచ్ఛలనుబట్టి విత్తువాడు తన శరీరమునుండి క్షయమను పంట కోయును, **ఆత్మ**నుబట్టి విత్తువాడు **ఆత్మ**నుండి నిత్య జీవమను పంట కోయును (గలతీయులకు 6:7, 8).

తరువాత పరిపక్వము కాబోయే తలంపులను, మాటలను విత్తనాలుగా ప్రతి మనుష్యుడు ఈ భూమిమీద విత్తువాడు. వాటికి కొన్ని ఫలితాలు ఈ జీవిత కాలంలోనో, కొన్ని నిత్యత్వంలోనో వస్తాయి. జీవితంలో తప్పించుకోలేనివి మూడు ఉన్నాయి:

విత్తకుండ ఉండలేం,
కోయుటను తప్పించుకోలేం,
మనం ఏమి విత్తామో దాన్ని కోయటాన్ని తొలగించుకోలేం.

జీవితం ఎంత అనుచితమైనదో దాన్నిగూర్చి మాట్లాడడానికి కోరుకొంటాం. జీవితంలో తప్పుగా సంభవించేదాన్ని గూర్చి ప్రత్యేకించి ఈ తలంపును వ్యక్తపరచుతాం. ఉదాహరణకు మన ప్రియులలో ఒకరు మంచి జీవితాన్ని జీవించియు రోగియౌతాడు. దాన్ని మనము "అది నిజంగా న్యాయం కాదు" అంటాం! ఔను, జీవితం న్యాయమైనది కానట్టు కొన్నిసార్లు కన్పిస్తుందని నాకు తెలుసు; అయితే అనేకులకు జీవితం న్యాయంగానే ఉంటుంది. మనము ఏమి యిచ్చామో సాధారణంగా అది మనకు తిరిగి యిస్తుంది. జీవితం యొక్క సాధారణ నియమం, మనము ఏమి విత్తుతామో దానిని కోయడమే మనమెన్నడు తప్పించుకొని పారిపోలేని చట్టం. "దుష్టత్వమును, దానికి తగిన ఫలితమును ఏకముగా బంధించబడ్డాయి" అని స్థిరముగా చెప్పటంలో ప్లాటో ఈ సత్యాన్ని దుష్టత్వానికి సంబంధించి బయలుపరచాడు. సర్వ మానవాళి ప్రతి చోటను అన్ని తరాలలోను ఈ సత్యాన్ని గుర్తించారు. జీవితపు అనుభవాలను గూర్చి సాక్ష్యమిచ్చినప్పుడు స్వస్థ బుద్ధితో వారు దీనిని వ్యవహరించారు. "వెయ్యి ఆవుల్లోను ఒక దూడ తన సొంత తల్లిని కనుగొన్నట్టే చేసినవాటన్నింటికి వాని చర్యలు వస్తాయి" అనే ఒక పాత సామెతను నీవు వినియుండవచ్చు.

"దీనికి మినహాయింపులున్నాయి! ఒక దుష్టుడైన మనుష్యుడు చాలా బాగా బ్రతుకుచున్నట్టు నేనెరుగుదును" అని ఎవరైన వాదించవచ్చు. ఈలాటి వాదనకు ఇదే మొదటిసారి కాదు, అనేక సంవత్సరములకు ముందు కీర్తనల రచయితయు యీలాగే తలంచాడు (కీర్తనలు 73). దుష్టుడు వర్ధిల్లుతున్నట్టును, నీతిమంతుడు హింసించబడు తున్నట్టును అతడు చూసాడు. ఈలాటి భావనలోని తప్పుడు తనాన్ని కీర్తనల రచయిత

గమనించక, భౌతికమైన కన్ను చూడలేని స్థితిలో కొంత పంట కోత జరుగుతున్నట్టు గ్రహించాడు. ఈ జీవిత కాలంలోనే సమస్తాన్ని మనము కోయమని గ్రహించనవసర ముంది. పంటలో కొంత యిక్కడ కోస్తాం, కాని దానిలో ఎక్కువ భాగము నిత్యత్వములో జరుగుతుంది.

ఈ లోకంలో జీవించడానికి ప్రాథమిక సూత్రం ఏమంటే, నీవు విత్తుదాన్నే కోస్తావ్ – స్నేహ భావం కలిగిన ప్రజలకు ఎక్కువమంది స్నేహితులుంటారు. శ్రద్ధగల ప్రజలు బహుమానాలు పొందుతారు, యథార్థవంతులైన ప్రజలు నమ్మకాన్ని చూరగొంటారు, వగైరాలు. అక్కడక్కడ మినహాయింపులు ఉన్నట్టు కనుపిస్తాయి. మనమందరం వాటిని చూసాం, అయితే మినహాయింపులుగా కనుపించేవి కూడ చివరికి కోత కాలం వచ్చేసరికి ఫలితాలు బయటపడతాయి – అది ఈ జీవిత కాలంలో కాకపోతే నిత్యత్వంలోనైన.

కోత యొక్క చట్టాన్ని గూర్చి జిమ్రీ ఎరిగిన ఎరుగకపోయిన లేదా ఎరిగియు అతడు దానిని కేవలము అలక్ష్యము చేసిన, ఆ చట్టము అతని జీవితంలో పని చేసింది: తన జీవితం డబ్బులోని ఏ నాణ్యాన్ని పెట్టుబడిగా పెట్టాడో దానినుండే తిరిగి పొందాడు. అతడు ఏలాటి వైఖరిని యితరుల పట్ల వహించాడో అదే అతనికి తిరిగి వచ్చింది. ఆ చట్టము నీకును, నాకును ఆలాగే చేస్తుంది. ఆ చట్టం తెలియక పోవడం మేలు కలిగించదు. చట్టాన్ని అలక్ష్యం చేయడం క్షమాపణ కాదు. ఈ చట్టాన్ని చేపట్టడానికి ఉన్న ఏకైక మార్గం దానిని గుర్తించి దైవికమైన జీవితం జీవించుతూ అనుకూలమైన విత్తనాలను చల్లుకు పోవటమే. ఈలాటి దానిని జిమ్రీ జరిగించలేదు.

## పంట: విత్తిన దానికంటె అధికముగా కోయుటం

పంట యొక్క చట్టాన్ని గూర్చి జిమ్రీ నేర్చుకొన్న సత్యం ఏమంటే చల్లిన విత్తనాలకంటె పంట అధికంగాను, విత్తే సమయముకంటె పంట కాలము హెచ్చుగాను ఉండును. విత్తనాలు పరిమాణంలో చిన్నవిగా ఉంటాయి గాని అవి పండించె పంట వాటి పరిమాణము కంటె అనేక రెట్లు అధికంగా ఉంటాయి. ఒక విత్తనము ఒక పన, గోనెడు ధాన్యాన్ని పండిస్తుంది. ఒక యాపిల్‌లోనుండు విత్తనాలను మనము లెక్కించవచ్చు కాని ఒక విత్తనమునుండి వచ్చే యాపిల్ పండ్లను లెక్కించలేము. విత్తేదాని కంటే పంట ఎల్లప్పుడు అధికంగా ఉంటుంది. ఇది సత్యం కాకపోతే, వ్యవసాయం చేయుటవలన ప్రయోజనం ఉండదు.

ఇంత భయంకరమైన పంట వచ్చేలా నడిపించడానికి జిమ్రీ ఎప్పటినుండి విత్తనాలు చల్లుతున్నాడో మనకు తెలియదు. తాను కోరినదెల్లను తాను తీసికొనగలడు అనే దయ్యపు భావన అతనికి నవ యౌవన సంవత్సరాలనుండి ప్రారంభమైనదా? నీవు కోరినదేదో దాన్ని తీసికోటానికి నీకు సామర్థ్యమున్నట్లయితే, దాని తీసికోవటంలో ఏ సమస్య లేదు అనే భావనను అతడు తన బాల్య దశనుండి నమ్ముతూ వచ్చాడా? అతడెప్పటినుండి విత్తుతున్నాడో మనకు తెలియదు, కాని హత్య చేయుటవలన సింహాసనమును

తీసికోవచ్చునని చివరికతడు ఒక పన్నాగాన్ని తన మనస్సులో గీసికొన్నాడు. ఈ పన్నాగాన్ని జరిగించుకోవడానికి తగిన సమయాన్ని, స్థలాన్ని వెదకనారంభించాడు. దీని అమలు పరచడం ఎక్కువ కాలం పట్టలా. అనుకూల సమయం వచ్చినప్పుడు, రాజైన ఏలా కేవలము కొన్ని నిమిషాలలోనే చంపబడ్డాడు. విత్తటం చివరిగా జరిగిపోయింది. అప్పుడు తాను ఎదురు చూచిన దానికంటె ఎంతో ముందుగా పంట వచ్చింది – ఆహా అది ఎంత గొప్ప పంట! తాను అనుభవించవలసిన కోత నిత్యత్వములోనికి విస్తరించుతుంది. ఈ సందర్భములోని పంట తన జీవితాన్ని పట్టుకోవటం మాత్రమే కాకుండ లోకమంతయు తిలకించునట్లు బ్రద్ధలైపోయింది. తాను మృతి పొందే సమయానికి ముందుగానే తన జీవనయాత్ర ముగింపునకు వస్తున్న విపత్తును అతడు వ్యక్తిగతంగానే ఎరిగాడు. అతడు యితరుల జీవితాల్లోనికి విపత్తును తెచ్చాడు. ఆలాటి విపత్తే తన జీవితంలోనికి వస్తుంది.

రాజ ద్రోహమనే తన చర్యను జిమ్రీ ఎలా దృష్టించాడో నాకాశ్చర్యముగా ఉంది. “నేను త్వరగా వెళ్లి ఏలాను చంపుతాను, దాంతో విషయం ముగిసిపోతుంది. ఆ తరువాత నేను సింహాసనము మీద కూర్చుంటాను, నేను రాజుగా ఉండటం ఇశ్రాయేలీయులందరు చూచి ఆనందిస్తారు. సింహాసనము మీద నేను సురక్షితమైన రాజుగా ఉంటాను, ఎందుకంటె సైన్యము యావత్తు నాకు కాపుదలగా ఉంటుంది. తీసికొంటే రాజ్యం నాదే ఔతుంది. సరియైన చర్యలను సరియైన సమయంలో తీసికోవాలి” అని అతడు తలంచి యుండవచ్చు. అది అతని ఆలోచన అయ్యుంటే, ఆశ్చర్యమైనది వస్తుంది – కోయవలసిన పంట. జనులు అతన్ని రాజుగా స్వీకరింపనిష్టపడలేదు. ఎక్కువ ప్రాముఖ్యమైంది, సైన్యమునకు అధిపతిగాను అధికారం గలవాడుగాను ఉన్న ఒమ్రీ జిమ్రీ రాజుగా ఉండడాన్ని కోరలేదు. అతని చిన్న పన్నాగము – సరియైన సమయంలో చల్లబడిన కొద్ది విత్తనాలు – మహా గొప్ప విపత్తుగా పరిణమించి వచ్చాయి: బహిరంగంగా చంపివేయ బడటమా లేక ఆత్మహత్య చేసుకోవటమా అనే ఎముకలను చలిగొనిపించే కోర్కెల మధ్యలో కొట్టువిట్టాడజేసాయి. తన ఓటమిచేత ముంచివేయబడినవాడై, దానిగూర్చి ఏమియు చేయడానికి శక్తిలేనివాడై, విపత్కరముగా లోకమునుండి వెళ్లిపోవడానికి జిమ్రీ తన సొంత ప్రాణాన్ని తీసికొన్నాడు. దాంతో అతడు తన జీవితం మీదికి ఒక నల్ల మచ్చను తెచ్చుకున్నాడు. అతడు కోయవలసిన పంట అతనికి బహు అధికమైనదైయుంది.

అతనికి తెలియకుండానే, జిమ్రీ దేవుని వాక్యమను అద్దపు యింటిలో నివసిస్తున్నాడు. దైవికమైన, దైవప్రేరేపితమైన చరిత్ర అను అద్దము గుండా పంట యొక్క చట్టమును గూర్చి జిమ్రీ ఏది కోరుకున్నాడో లోకమంతా కనిపెట్టుతుంది. చదువుతుంది. “పంట యొక్క చట్టాన్ని అలక్ష్యం చేయవద్దు. నేను చేసాను, నాకు ఏమి సంభవించిందో చూడండి” అనే ఒక సందేశాన్ని లేఖనాలు చదువుకొనే జనులకు విడచివెళ్లాడు.

అతడు విడచి వెళ్లినదాన్ని లోకం చదువునప్పుడు జిమ్రీ నిత్యత్వంలో నివసిస్తాడు, ఈ లోకంలో విత్తినదాన్ని అతడు కోస్తు ఉంటాడు. పంట నిరంతరమైనది, నిత్యత్వంలో అనంతమైన ఓటమియైయుంది. అతడు పంట కోస్తాడు కోస్తాడు కోస్తాడు. పంట అనేది విత్తిన దానికంటె పెద్దది పెద్దది అనే సత్యాన్ని అతడు కఠినంగా కనుగొన్నాడు. జిమ్రీ చేసిన తప్పును చేయకు.

మనము మన తీర్మానాలను చేసుకొంటాం, అయితే మన తీర్మానాలు మన గమ్యాలను తీర్మానం చేస్తాయి.

ఒక ఆలోచన్ని విత్తు,
    శీలాన్ని కోయ్.
శీలాన్ని విత్తు,
    జీవితాన్ని కోయ్.
జీవితాన్ని విత్తు,
    గమ్యాన్ని కోయ్.

## పంట: కోయటం ఇతరులచే ప్రభావితం చేయబడింది

పంట యొక్క చట్టాన్ని గూర్చి జిమ్రీ కనుగొనిన మరియొక సత్యం ఏమంటే ఒకని పంట యితరులు విత్తటం, కోయటంచేత ప్రభావితం కావచ్చు. అతడు వాస్తవంగా యితరులు పండించిన పంటలో పాలుపొందాడు.

అతని కాలపు ఆలోచనలను, ఆనాడు ఉన్న తత్వశాస్త్రాన్ని జిమ్రీ నమ్మేదంటానికి సందేహం లేదు. నాదాబు యొక్క హత్య అతని ఎదుటనే ముందుగా సంభవించింది (15:25–31). ప్రవక్తయైన యెహూ మరొక హత్యను గూర్చి ప్రవచించాడు (16:8–13). తన మార్గంలోనున్న ఎవరినైన చంపి కత్తిచేత పరిస్థితిని అదుపులోనికి తెచ్చుకొనడం ఆనాటి నాయకుల ఆలోచనగా కనుపిస్తుంది. దేవుని ప్రజలు అన్యజనులవలె జీవించటం, ఆలోచించటం జరుగుతుంది. “హస్త బలముచేత సరియైనవాడు సరియైన సమయంలో సింహాసనాన్ని చేజిక్కించుకుంటాడు అని సలహా యిచ్చే బంధువుల, స్నేహితుల మధ్య అతడు జీవించియుండవచ్చు.” అతడు అలాటి ఆలోచనచేత ప్రభావితం చేయబడ్డాడు. ఈలాటి దుష్ట ఆలోచన ఒక విధంగా విత్తనాలు విత్తటమేనని అతడు గ్రహించలేకపోయాడు తాను కోయవలసిన పంటకు యిది జతకూడింది.

మనము ఏమియులేని ఖాళీలో నివసించము. అన్ని రకాలైన ఆలోచనలు తేలుతూ ఉంటాయి, దుష్టులైనవారి మనస్సులు వెళ్లగ్రక్కె ఆలోచనల మధ్య ఉంటాము. ఈ ఆలోచనలకు అనుమతి యిచ్చినట్లయితే ఆలాటి తలంపులో భాగమై ఉండవచ్చు. అవి మన మనస్సులో ప్రవేశించిన తరువాత అవి మన శీలము యొక్క రూపును దిద్దుతాయి. అటు పిమ్మట మన మాటల్లోను, చర్యలలోను బైటపడతాయి. ఒకని హృదయము యొక్క బావిలో అడుగున ఉన్నదేమో తన మాటలు, చర్యలు అనే బక్కెట్టునందు బయటకు వస్తాయి (మత్తయి 12:25). కోత కాలము వచ్చినప్పుడు యితరులచే విత్తబడిన కొంత పంటను కోయుచున్నానని అంగీకరించవలసి ఉంటుంది. “వారు నా మీద తమ ప్రభావమును కనుపరచి నన్ను మార్చారు. అలా చేయుటకు నేను వారికి అనుమతిచ్చాను. ఇప్పుడు నేను దాన్ని చెల్లిస్తున్నాను.” నీవు కోయవలసిన పంట నీమీద ప్రభావం చూపించినవారికి విదితమే; ఎప్పుడు, ఎందుకు, లేక ఏలాగు నీవు విత్తావో దానికి

సంబంధం లేకుండానే నీవు విత్తినదాన్ని కోయవలసియుంటుంది.

క్రైస్తవ కళాశాల విద్యను పొందుమని నేర్పుగల ఒక యౌవనుని కొన్ని సంవత్సరాల క్రిందట నేను కోరాను. అతడు కళాశాలకు వెళ్లగోరాడు, కాని అతని తల్లిదండ్రులకు డబ్బు తక్కువగా ఉంది. సరియైన ప్రోత్సాహంతో కుటుంబంగా వారు ఏకమై అతనిని క్రైస్తవ కళాశాలలో చేర్చారు. వారు ఉపయోగించదలచిన కొంత దాచిన ధనముంది. దాన్ని వారు ఉపయోగించారు. వేసవి కాలంలో తనకు చేతనైనంత సంపాదించడానికి ఆ యువకుడు పని చేసాడు. కళాశాలకు వెళ్లే నాలుగు సంవత్సరాల కాలంలో అతని తల్లి పనిచేయ నిరీక్షించి ఒక ఉద్యోగంలో చేరింది. అది ఫలభరితమైన కుటుంబ ప్రయాస; త్వరలోనే ఆ యువకుడు కళాశాలకు వెళ్లసాగాడు. ఈ సాధనలో ఎన్ని జరిగించిన, అతని కథ దుఃఖంగా అంతమయింది, అతని గది జతగాడికి సరియైన నైతిక సూత్రాలు లేవు. కాలక్రమంలో అతని గది జతగాడు మాదక ద్రవ్యాలను వాడనేర్చాడు. ఈ సంగతి కాళాశాల అధికారులకు తెలిసిన వెంటనే, తమకు, తమ కుటుంబాలకు సిగ్గును, అవమానమును కలిగించునట్లు కళాశాలనుండి వారు త్రోచివేయబడ్డారు. వారు విత్తారు, వారు కోసారు. ఆ యౌవనుని మంచి యౌవనునిగా నేనెరుగుదును. అతడు ఎంతో దూరము పోగలిగేవాడే కాని మరియొకడు విత్తుతున్నదాన్ని తాను విత్తేదైనట్టు అనుమతించాడు. చివరికి మరియొకని పంట, అతని పంటగా మారిపోయింది.

ఇతరులు మనం విత్తే, కోసేవాటికి తోడ్పడుతుంటారు. అలా చేయటానికి వారికి అనుమతి యిస్తాం. అప్పుడు మన తలంపులను, మన ఆలోచనలను, స్నేహితులను, చర్యలను జాగ్రత్తగా మనము తీర్మానించుకోవలసియుంటుంది. ఎందుకంటె మొత్తము మీద మనం విత్తేదాంట్లో, కోసేదాంట్లో వారు ప్రవేశిస్తారు. నీ ఆలోచనలు, చర్యలు నీకు సొంతంగా వచ్చిన లేక యితరులచే ప్రభావితం చేయబడడంవలన వచ్చిన, నీవు కోయటమనేది నీవు విత్తినదానికి అనుకూలమైనదై ఉంటుంది.

## పంట: కోయడం ఇతరులపై ప్రభావం కనుపరుస్తుంది

జిమ్రీకి సంబంధించి మనము చూచే నాలుగవ సత్యం ఏమంటే అతని పంట ఇతరుల పంటను బాధించింది. జిమ్రీతో సంబంధం కలిగిన ఎవడైన తనతో కలిగిన సంబంధ విషయంలో దుఃఖంతోనే జీవించారు.

“శ్రేష్ఠమైనవి బహుగా తగినవారికిని, బహు దృఢమైనవారికిని, బహు బలవంతులకును వెళ్లతాయి. అతి పెద్దవాడు మొదట విజయం పొందుతాడు” అని జిమ్రీ వెనుక విడిచిన ప్రభావం చూపుతుంది. నీ జీవితంలో ఎంత భయంకరమైన సందేశం పంపవలసియుంటుంది! జిమ్రీ జీవితం సామెతగా మారింది (2 రాజులు 9:31). ఏలాను హత్య చేసినందుకు అతడు జ్ఞాపకముంచుకోబడతాడు. రాజును హత్యచేసిన ఎవరినైన “జిమ్రీ” అని పిలుస్తారు. ఎంతటి పేరు ప్రఖ్యాతను విడిచిపెట్టడం జరిగింది! “ఎవరును జిమ్రీని ఆలకించినట్టుగాని, కనిపెట్టినట్టుగాని లేకపోవచ్చు. అతడు ఉపదేశించే పాఠాలను

అలక్ష్యం చేయడానికి తగినంత సమయస్ఫూర్తిగలవారై ఉండవచ్చునని" నీవు చెప్పవచ్చు. కొందరు అతని విభిన్నమైన మార్గాలచే ప్రభావితం చేయబడడానికి ఎక్కువ అవకాశం ఉంది. జిమ్రీ దిగజారిన స్థితికి వెళ్లి ఓడింపబడినప్పుడు, అతని మాటను ఆలకించినవారు దాని గమనించి వేరొక మార్గాన వెళ్లడానికి తీర్మానించు కొనియుండవచ్చు, కాని అడుగున మిగిల్చబడినది వారి శీలంలో నిలిచిపోతుంది. జిమ్రీ జీవితము వారి జీవితాల్ని తాకినందువలన అది విడిచిపెట్టబడుతుంది.

సాధారణమైన సమాజంలో జిమ్రీ యొక్క కానుక అవ్యక్త స్థితియై ఉంది. అది మంచి సామాజిక జీవితానికి కాదు. అతడు తన వెనుక కన్నీటి గాథను తుడిచాడు కాని తనకు వెనుక వచ్చేవారికి తేలికగా ప్రయాణము చేయగల సరళమైన రోడ్డు కాదు. ఒడుదొడుకుగా ఉన్న రాళ్లను ఎత్తివేసేదానికి బదులు అతడు యింకను కొన్నింటిని వేసి తన్ను వెంబడించేవారికి ప్రయాణాన్ని కష్టతరం చేసాడు. జిమ్రీ వెనుక వచ్చువారు జీవితాన్ని ఎక్కువ కష్టమైనదిగా కనుగొంటారు – ఎందుకంటె జిమ్రీ నిరాశ, నమ్మికలేని అనే మేఘాలను అతను వెనుక విడిచి వెళ్లాడు.

పంటను నీవు విడిచి వెళ్లుచున్నావు – నీవు కోయవలసింది, ఇతరులు కనీసం పాక్షికంగా కోయవలసిన పంటను విడిచి వెళ్లుచున్నావ్. అది ఏ రకమైన పంటై యుంటుంది? ఏ ఒక్కరును సంపూర్ణంగా తన కొరకేగాని లేక తనంతట తానేగాని, తనమట్టుకే గాని జీవించడు. మనమందరం సమాజంలో జీవిస్తాం. మనం యితరులను ప్రభావితం చేసాం, మనం యితరులచే ప్రభావితం చేయబడతాం.

ఈ సత్యాన్ని గూర్చి మనం ఆలోచిస్తుండగా మన పిల్లలను గూర్చి ఆలోచించకుండ ఉండలేం. వారు తమ తల్లిదండ్రులనుగాని, తాము పెంచబడే వాతావరణాన్ని గాని ఎన్నుకోలేరు. వారికి ఉనికి ఉన్నదని వారికి కలిగిన తల్లిదండ్రులతో నివసించాలని, వారు జన్మించిన సమాజంలో ఉండాలని ఒకనాడు వారు గ్రహిస్తారు. మొదటి దినమునుండి, యితరులు నాటిన పంటలో వారు పాలుపొందుతారు. వారికి ముందుగా జీవించినవారు సృష్టించిన వనములోగాని లేక ముండ్ల కంపలోగాని జీవించి తీరాలి. వారికి ముందుగా చల్లబడిన పంటను వారు స్వతంత్రించుకుంటారు. ఈ చట్టము యొక్క సత్యము మనలను ఆపి ఆలోచింప చేయవలసి ఉంది. నేను విత్తినదాన్ని కోయడం మాత్రమేగాక, యితరులది గూడ ప్రత్యేకించి – ప్రియులైన, సన్నిహితులైనవారిది కూడ కొంతవరకు కోయవలసియుంటుంది. నేను జీవించిన తీరునుబట్టి నేను కోరుకొని వెళ్లిన మార్గాలనుబట్టి వారు ఈ రకమైన పంట కోతలో జీవిస్తుంటారు.

## ముగింపు

ఎవడూ పొందలేని అవకాశాన్ని – జిమ్రీ తన జీవితాన్ని జీవించగలిగి ఉన్నట్లయితే – తప్పక అతడు వేరైన మార్గంలో వెళ్లియుండేవాడే. అతడు మరియొక మార్గాన్ని ఏర్పరచుకొనేవాడే. జాగ్రత్తగాను, ఆలోచన పూరితంగాను విత్తటానికి కోరుకొని జీవితాన్ని కొనసాగించేవాడే. ముందు చూపుకంటే వెనుక చూపు ఎల్లప్పుడు స్పష్టమైనదే. జిమ్రీ

తన జీవితాన్ని విడిపించుకోలేదు. అతని జీవితం అంతరించింది. యేదియెలాగున్నా, జిమ్రీ తన జీవితంలో మనకు వ్యతిరేకమైన భావంతో ఉపదేశించగలడు. వాస్తవానికి జిమ్రీ అంగీకారం లేకుండ కూడ ఈలాటి ఉపదేశాన్ని నిశ్చయంగా దేవుడు ఉద్దేశించాడు. తన చిన్న ఈ జీవిత గాథలో తాను చేసినదానివలన, "ఏమి విత్తుతావో అది కోస్తావ్; నీవు విత్తినదానికంటె ఎక్కువగా కోస్తావ్; నీ పంట యితరులచే ప్రభావితం చేయ బడుతుంది; నీ పంట యితరుల పంటను ప్రభావితం చేస్తాది" అని జిమ్రీ అంటున్నాడు. మనము వినవలసిన ప్రసంగాన్ని అతని జీవితం ప్రసంగిస్తుంది. మనము ఆలకిస్తామా?

విత్తుట, కోయుట అనే సందేశాన్ని ప్రసంగించిన ఒక ప్రసంగికుని కథ చెప్పబడింది. పంటను ఎవడు మార్చలేడని బహు తీవ్రమైన విధానంలో అతడు ప్రకటించాడు. "మనం విత్తుతాం, మనం విత్తినదాన్ని కోస్తాం" అని గట్టి స్వరంతో అతడు ప్రకటించాడు. ప్రసంగం అయిపోయిన తరువాత, "మనం విత్తినదే కోయవలసి వస్తే మనం క్రైస్తవులం ఎందుకు కావాలి? ఏ విధంగానైన మనం యింతకు ముందు విత్తింది కోస్తాం గదా. క్రైస్తవుడనగుటవలన అది మార్చబడదు" అని ఒకడు అడిగాడు. ప్రసంగికుడు ఒక క్షణంసేపు ఆలోచించి, "అవును, నీవు రైటే. మనం విత్తినదాన్ని తిరిగి పొందాలి. మనం క్రైస్తవులైనంత మాత్రాన భూసంబంధమైన పంట రద్దు చేయబడదు. అయితే క్రైస్తవునికి దేవుడు, క్రీస్తు, పరిశుద్ధాత్మ, సంఘము ఇంతవరకు వ్యర్థంగా గడిపిన జీవితంనుండి కావలసిన పంటను ఎదుర్కోటానికి సహాయపడతారు" అని బదులిచ్చాడు. అతడు చెప్పింది సరియే దానికి మరొక ఆలోచన చేర్చవలసియుంది: నిన్నటినుండి కోయవలసిన పంటను ఒక వ్యక్తి వ్యవహరించడంలో క్రైస్తవుడు కావటం సహాయపడుట మాత్రమే కాదు, కాని రేపటికొరకు, నిత్యత్వంకొరకు సరియైన విత్తనాలు విత్తటానికి అవసరమైన దిక్సూచును కూడ అది ప్రసాదిస్తుంది.

**నేర్చుకోవలసిన పాఠము:**
**నీవు ఎలాగు విత్తుతున్నావో జాగ్రత్త సుమీ**
**ఎందుకంటే నీవు విత్తినట్టుగా నీవును**
**యితరులును పంట కోయుదురు.**